# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 18 జనవరి 2025 : పేజీలు 8


# పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-చమర్తి జగన్ మోహన్ రాజు



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల, పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. శుక్రవారం నాడు నందలూరు మండలం,టీ.వీ పురం గ్రామంలో పర్యటిస్తూ గోకులం షెడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం,పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్లను పశుగ్రాసాన్ని కూడా అందిస్తుందని మిగతా 2లో



# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి


-అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఈ నెల 26న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండువగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ మిగతా 2లో

# నేడు సీఎం రాక

- పర్యటనను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కడప,మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా.. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరులో పర్యటించనున్న నేపథ్యంలో.. శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పర్యటనా ఏర్పాట్లను పరిశీలించారు. మైదుకూరు కోర్టు సముదాయం సమీపంలోని హెలిప్యాడ్, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగే.. ఫంక్షన్ హాలు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా.. స్వచ్ఛ మైదుకూరులో పారిశుధ్యంపై ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, నేషనల్ గ్రీన్‌కార్ప్స్‌తో ర్యాలీ నిర్వహించే నలుగురోడ్ల కూడలి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ముఖ్యమంత్రి సభ, గ్యాలరీ, స్టాళ్ల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట.. తెదేపా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, సీఎం పర్యటనల కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ (మాజీ శాసనసభ్యులు), ఏఎస్పీ కె. ప్రకాష్ బాబు, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, బద్వేలు, జమ్మలమడుగు ఆర్డీవోలు చంద్ర మోహన్, సాయిశ్రీ, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.









# గెలుపు ఆనందాన్నిస్తుంది

-ఓటమి భవిష్యత్తుకు బాటలు వేస్తుంది

- క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన చమర్తి జగన్ మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** గెలుపు ఆనందాన్ని ఇస్తే, ఓటమి రాబోయే గెలుపుకు బాటలు వేస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు టీవీ పురం గ్రామంలో క్రికెట్ పోటీలలో గెలుపొందిన జట్లకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం పోటాపోటీగా తలపడిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్ టీవీ పురం,చింతకాయలపల్లె క్రికెట్ జట్లు తలపడగా విన్నర్ జట్టు చింతకాయలపల్లి ఓడిన మిగతా 2లో



# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

-ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

-ప్రజలను కార్యాలాల వద్దకు తిప్పించుకుంటే ఉపేక్షించేది లేదు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అధికారులు ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ ,సమస్యలను పరిష్కరించకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పించుకుంటే చర్యలు తప్పవు అని ప్రభుత్వ విప్ , రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ హెచ్చరించారు. శుక్రవారం కోడూరు మండలంలో పలు గ్రామాలను పర్యటించి ప్రజలు సమస్యలను ముక్కా వరలక్ష్మి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలను త్వరితగతిన మిగతా 2లో






## భారతీయ ఆచార,సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం

**- వైకాపా నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్.నిస్సార్ అహ్మద్ వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతీయ ఆచార సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శమని వైకాపా నియోజకవర్గం ఇంఛార్జ్ ఎస్.నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు.శుక్రవారం చిప్పిలిలో కనుమ వేడుకలు కన్నుల పండుగలా జరిగాయి.ఈ వేడుకలకు స్థానిక వైసిపి నాయకుడు,మాజీ సైనికుడు చెప్పింది మల్లికార్జున రెడ్డి ఆహ్వానం మేరకు నిస్సార్ అహ్మద్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు.ముందుగా మల్లికార్జున రెడ్డి కుటుంబ సభ్యులు హారతిపట్టి ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినంలో కీలక ఘట్టం కనుమ పండగని,ఆరోజున గోవులను పూజ చేసి అలంకరించి రైతులు సంబరాలు చేసుకోవడం జరుగుతుందన్నారు.గ్రామసీమల్లో కనుమ పండుగ కనువిందు చేసిందన్నారు.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకులని కితాబునిచ్చారు.అనంతరం మల్లికార్జున రెడ్డి ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు జేసీఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్,కో-ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,కొత్తిండ్లు హబీబ్,అక్కుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్ల రామయ్యని కలిసిన జాన్ బాబు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యని విజయవాడలో శుక్రవారం అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన టిడిపి క్రైస్తవ విభాగం నాయకులు బోనాసి జాన్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల ముగిసిన టిడిపి సభ్యత్వాల నమోదులో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాలతో అధిక సంఖ్యలో నమోదు చేయించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేకంగా ప్రశంసించారు.అలాగే కోటి సభ్యతాలు దాటడం శుభసూచకమన్నారు. ఈ సందర్భంగా బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ వర్ల రామయ్య తనని ఎంతో ఆప్యాయంగా పలకరించారని,రాబోవు స్థానిక ఎన్నికల్లో మరింత కష్టపడి పనిచేసి క్లీన్ స్వీప్ చేయాలని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,కష్టపడిన వారిని పార్టీ గుర్తిస్తుందని తెలియజేశారన్నారు.త్వరలో క్రైస్తవ పాస్టర్లకి గౌరవేతనం విడుదల చేస్తామని,చర్చి నిర్మాణాలకు సహకరిస్తామని,అలాగే క్రైస్తవ సమాధుల స్థలాలకు భూమి కేటాయించేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు.క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యతనిస్తున్న విషయాన్ని తనకు వివరించడం జరిగిందన్నారు.

## బాధితుల వద్దకే సీఎం సహాయ నిధి

**-ఆపన్నులను ఆదుకోవడమే మా బాధ్యత-ప్రజాసేవకే ముక్కా కుటుంబం అంకితం,,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఆపన్నులను ఆదుకోవడమే లక్ష్యంగా ముక్కా కుటుంబం పనిచేస్తుందని, అందుకే వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వపరంగా వచ్చే సీఎం సహాయ నిధిని బాధితుల ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్నామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, టిడిపి యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారంచిట్వేలి మండలం లో పలు గ్రామాలలో పర్యటించి సీఎం సహాయనిది చెక్కులను బాధితుల నివాసం వద్దకే వెళ్లి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపన్నులను ఆదుకోవడం మా బాధ్యత అని బాధితులకు ఇబ్బంది కలగకుండా వారి నివాసం వద్దకే వెళ్లి సీఎం సహాయ నిధిచెక్కులను పంపిణీ చేస్తున్నామని,పేదలకు ప్రభుత్వ సహాయం అందించడంలో సంతృప్తి ఉందని, అందులో భాగంగానే చిట్వేల్ మండలంలోని వెంకటరాచ పల్లి, నేతివారి పల్లి గ్రామాలలో పర్యటించి 4,27,172 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను స్వయంగా వారి నివాసం వద్దకే వెళ్లి పంపిణీ చేసామని తెలియజేశారు. నిరంతరం ప్రజల కోసం వారి భవిష్యత్తు బంగారమయం చేసేందుకు ఎల్లప్పుడూ కష్టపడతామని, సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తమ ఇంటి తలుపులు తెరచుకునే ఉంటాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండదండలతో రైల్వేకోడూరు నియోజకవర్గంలో అన్ని వర్గాలకు మేలు చేస్తామని, భవిష్యత్తులో రైల్వే కోడూరు ను కూటమి కంచుకోటగా మారుస్తామని వారు తెలియజేశారు.



## గెలుపు ఆనందాన్నిస్తుంది

**(మొదటి పేజీ తరువాయి)**చెట్టు టీవీ పురం,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ జాఫర్,మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ రమణ గెలిచిన జట్టుకు కప్పు మరియు 20 వేల రూపాయల బహుమతి, అదేవిధంగా ఓడిన జట్టు కప్పు పదివేల బహుమతి అందించడమైనది.ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,రాజంపేట మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,గంటా గోపి,ఎంపీ రావు, నారపుశెట్టి శివ,ఆడపూరు నరేష్ నాయుడు,కొండూరు దిలీప్,క్రికెట్ ఆర్గనైజర్లు శీను,భరత్,చందు,రవి, గ్రామ పెద్దలు గోపాల్ రాజు మోహన్ రాజు, బాలరాజు, సురేంద్ర, భాస్కర్ రాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,తెలుగు యువత పార్లమెంటు అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,పులపుత్తూరు మల్లికార్జున రాజు పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**(మొదటి పేజీ తరువాయి)**పరిష్కరించాలని, అలా కాకుండా కావాలని కార్యాలయాలు చుట్టూ తిప్పించుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, ముఖ్యంగా తమ వద్దకు వచ్చే ప్రజల సమస్యలను ఓపికగా వింటూ వారికి పరిష్కార మార్గవాళ్ళు చూపాలని, అలాగే వారికి వచ్చిన సమస్యపై పరిష్కారాన్ని వివరించి సంతృప్తిగా కార్యాలయం నుండి ఇంటికి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.అనంతరం 1,78,773 రూపాయిలు సీఎం సహాయనిది చెక్కులను బాధితురాలు నివాసం వద్దకే వెళ్లి పంపిణీ చేసారు.

**సీఎం సహాయ నిధి తీసుకున్న వారి వివరాలు**

1. కోడూరు మండలం, ఎస్ కొత్తపల్లె పంచాయతీ, జానకిపురం గ్రామ వాస్తవ్యులు ముక్కపి చిన్న సుబ్బమ్మ గారికి 44,587 రూపాయిలు బాధితురాలి నివాసం వద్ద అందజేయడం జరిగింది.
2. కోడూరు మండలం రాఘవరాజుపురం గ్రామ వాస్తవ్యులు కాటూరి శ్రీధర్ గారికి 1,34,186 రూపాయలు ముక్కావారిపల్లి %ంజూ% కార్యాలయంలో వద్ద అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది పేద ప్రజలకు అర్హత ఉన్నా కూడా పింఛన్లు, సీఎం సహాయ నిధి, అందకపోవడం చాలా బాధాకరమని, ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చిన అన్ని పథకాలు



ప్రజలకు దగ్గరుండి అందేలా చేస్తామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**(మొదటి పేజీ తరువాయి)** చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు.పశు సంక్షేమానికి ప్రభుత్వం చేయూతనందిస్తోందని, ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,రాజంపేట మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,గంటా గోపి,ఎంపీ రావు, నారపుశెట్టి శివ,ఆడపూరు నరేష్ నాయుడు,కొండూరు దిలీప్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, తెలుగు యువత పార్లమెంటు అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,పులపుత్తూరు మల్లికార్జున రాజు పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల వేగవంతానికి మేట్‌లు కీలక పాత్ర : ఏపీడి మధుబాబు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం లో భవిష్యత్తులో జరిగే ఉపాధి హామీ కరువు పనుల వేగవంతానికి మేట్ లు కీలక పాత్ర పోషిస్తారని ఏపీడి మధుబాబు సూచించారు. శుక్రవారం ఉపాధి లహామీ సిబ్బందితో జరిగిన సమస్యలు ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను వెంటనే పూర్తి చేయాలని, గోకులాల నిర్మించిన లబ్దిదారులకు బిల్లుల చెల్లింపు వేగవంతం చేయాలని సూచించారు. పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరైన అభివృద్ధి పనులు, గోకులాల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి పని కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, ఏపీఓ అంజనప్ప, ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు



శంకర, శేఖరమ్మ, వెంకటరమణ, నాగార్జున, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు..

## హామీలు ఉత్తుత్తివే, ఉద్యమాలకు సిద్ధం కండి

**- సిపిఐ నాయకులు పండుగోల మణి**

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ప్రభుత్వం ఎన్నికలలో ఎన్నో హామీలు గుప్పించి ఇప్పటికే 9 నెలలు పూర్తవుతున్న హామీలు మాత్రం మిగిలి పోయాయని నాయకులు బి కే ఎం యు నాయకులు పండుగోలమణి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలల కావస్తున్న ఎటువంటి హామీని అమలు చేయలేదని ఆయన ఉమ్మడి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. ఇంతవరకు ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 హామీలు అమలు కాలేదని ఆయన అన్నారు. వీటి అమలుకై జనవరి 20వ తేదీ నుండి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం పై పోరాటాలకు ఎర్రసైన్యం సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహిళలకు ఫ్రీ బస్సు 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 15 వేలు ఇవ్వాలని ఉచితగ్యాస్, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 4,వేలుపెన్షన్, విద్యాదేవెన,తల్లికివందనం, నిరుద్యోగు లకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పించి ఆ కుటుంబా లను ఆదుకోవాలని ఉమ్మడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఉద్యమాలను తీవ్రతను చేసిఉమ్మడి ప్రభుత్వాన్ని మెడలు వంచుతామన్నారు..

# ముమ్మరంగా వాహన తనిఖీలు



**వీరబల్లి, మేజర్‌న్యూస్** : మండలంలోని మట్లి గ్రామం వడ్డేపల్లి వద్ద శుక్రవారం ఎస్ఐ మోహన్ నాయక్ తన సిబ్బంది తో కలసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు సరిగా లేని వాహనాలకు ఫైన్లు వేయడం జరిగింది. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి కూడా ఫైన్లు వేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనానికి అన్ని రికార్డులు సక్రమంగా కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా వాహనచోదకులు ఎవరైనా మద్యం సేవించి వాహనాన్ని నడిపినట్లు అయితే వారి మీద కేసులు పెడతామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ కలిగి ఉండాలని అలాగే లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. తమ ద్విచక్ర వాహనానికి అన్ని రికార్డులతో పాటు నంబర్ ప్లేట్ కూడా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయలుకి ఘన నివాళులు

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** భాషలందు తెలుగు లెస్స" అంటూ.. తెలుగు భాష, జాతి, వైభవాన్ని, ప్రపంచం నలుమూలల తెలియజెప్పిన విజయనగర సామ్రాజ్య వీరులు అఖండ భారత మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకొనిరాజంపేట పట్టణంలో పాత బస్టాండ్ సర్కిల్లో ఉన్న శ్రీకృష్ణదేవరాయలువిగ్రహంకురాజంపేటజనసేననేతయల్లటూరు శ్రీనివాసరాజు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు,ఎన్డీఏ కూటమి శ్రేణులు పూలమాలలు వేసిఘననివాళులుతెలిపారు.కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, పట్టణ యువత, ఎన్డీఏ నాయకులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు రైల్వేకోడూరులో రక్తదాన శిబిరం

**రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ :** తెదేపా వ్యవస్థపకులు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగు జాతి వైభవాన్ని దశ దిశలా చాటిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం రైల్వే కోడూరు లోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఉదయం 8:30 గంటల నుండి భారీ రక్తదాన శిబిరాన్ని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ సామాజిక చైతన్యం కలిగిన పార్టీ అనిమరోమారునిరూపించాలనిమనముక్కా రూపానందరెడ్డి యువతను, పార్టీకార్యకర్తలనుకోరారు. రక్తదానం చేద్దాం.... ప్రాణాలను కాపాడుదాం అంటున్న ముక్కా రూపానందరెడ్డి స్పూర్తితో రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం అని శ్రేణులు సిద్ధమయ్యాయి. ఐదు మండల నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారు కోరారు.

# చదువుల తల్లి ఆకస్మిక మృతి

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని బోర్డు స్కూల్ నందు గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా పనిచేసిన శాంతమ్మ ఆకస్మికంగా అభివృద్ధి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని రైల్వే కోడూరు మాజీ తాజా కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం న్యూ కృష్ణ నగర్ లో లోని శాంతమ్మ స్వగృహంలో పార్థివ దేహానికి నివాళులర్పించి పూలమాలతో ఘనంగా పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంతో కాలంగా విద్యార్థులకు చక్కటి విద్యను అందించిన శాంతమ్మ మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయం అని ఆమె వద్ద చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆయన అన్నారు. అయితే మృతురాలి భర్త రిటైర్డ్ ఎస్ యు పి డబ్ల్యు టీచర్ మల్లయ్య ను పరామర్శించి ఆమే మృతికి సంతాపాన్ని మనోధైర్యంతో తెలియజేస్తూ, ముందుకు రావాలని తాజా మాజీ ఎమ్మెల్యే సాగాలని కొరముట్ల శ్రీనివాసులు మల్లయ్యకు సూచించారు.

# వాహనాలను తనిఖీ చేసిన సీఐ



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం మన్నూరు చివర పొలాల వద్ద రాజంపేట రూరల్ సీఐ మహమ్మద్ అలీ తన సిబ్బంది తో కలిసి శుక్రవారం వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని పది వాహనాలకు జరిమాన విధించారు. ఈ సందర్భంగా వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.డ్రైవింగ్‌లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ ,హెల్మెట్ కలిగి ఉండాలన్నారు. మైనర్ల చేతికి వాహ నాలు ఇస్తే తల్లి తండ్రులు భాద్యులవుతారన్నారు. త్రిబుల్ డ్రైవింగ్ వద్దన్నారు, సైలెన్సర్స్ మార్చే మార్చి బైకులు వాడవద్దన్నారు.ఆయనతోపాటుఏఎస్ఐ.ఆంజ నేయులుకానిస్టేబుల్‌నాయుడుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# న్యాయస్థానానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :**
అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నాయకుల అరాచకాలను అడ్డుకున్నందుకు మా మీద తప్పుడు కేసులు బనాయించడం జరిగిందని,ఆ కేసులు ఈరోజు వాయిదా ఉండడంతో గత మూడు సంవత్సరాలుగా సొంత పనులు,ప్రజాసేవ మానుకొని కోర్టు చుట్టూ వాయిదాలకు తిరగడం జరుగుతోందని తెలుగు దేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.అక్రమ కేసుల్లో భాగంగా రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,రాజంపేట పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి యాదగిరి దొరస్వామి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, సర్పంచ్ ప్రభాకర్,నాగూర్ వలి (షో ఆఫ్ శీనా), మాజీ సర్పంచ్ రెడ్డప్ప,ఉప సర్పంచ్ లక్ష్మన్న,హసీనా తదితరులు ఈరోజు శుక్రవారం కోర్టు వాయిదాకు హాజరు కావడం జరిగింది.దాదాపు అందరి మీద



22 కేసులు నమోదు అయినట్లు తెలిసింది.గతంలో వైసీపీ ఘనకార్యాల కోసం వైసిపి ప్రభుత్వం మీద పోరాటంచేసినందుకుతాముప్రతివారంకోట్లు చుట్టూ తిరగడం జరుగుతోందని వారు వెల్లడించారు.

# సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు విద్యుత్ కోత



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజ వర్గంలోని రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె మండలాలలో విద్యుత్ సబ్‌స్టేషన్ల కోసం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం, ఆదివా రంలలో విద్యుత్ మరమ్మత్తుల కోసం రెండు రోజులు విద్యుత్ కోతలు ఉంటాయని రైల్వేకోడూరు డి ఈ ఈ భాస్కరరావు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శనివారం ఉదయం 8:30 గంటల వరకు నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు రైల్వేకోడూరు మ్యాంగో యార్డ్, రెడ్డివారి పల్లె, శెట్టిగుంట, బాల పల్లె పూర్తిగా విద్యుత్ కోతల ఉంటాయని ఆదివారం వీ పి ఆర్ కండ్రిక బుడుగుంట పల్లె, కొర్లకుంట సి ఓరం పాడు, గొబ్బూరు వారి పల్లె, సబ్ స్టేషన్‌లో విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగు తుందని ఆయన అన్నారు. అందుకు వినియోగదారులు పై విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు.

# చిలకవారిపల్లెకి సత్వరమే దారి సౌకర్యం కల్పించాలి

## – సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రామ మహిళల నిరసన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
మండలంలోని కొత్తవారిపల్లి పంచాయతీ, చిలకవారిపల్లికి దారి సౌకర్యం కల్పించాలంటూ గ్రామ మహిళలు సుమారు 20 మంది సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ నిరసనకు బిజెపి రాజంపేట పార్లమెంటు మహిళా మోర్చా నాయరాలు,ప్రముఖ న్యాయవాది బాలజ్యోతి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి పల్లెల్లోకి వెళ్లాలంటే మూడు కిలోమీటర్ల దూరం ఉందని, అయితే దారి సౌకర్యం లేక ఆటోలు,పాఠశాల వ్యాన్లు,అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదన్నారు.దీంతో పాఠశాల,కళాశాలకు వెళ్లే విద్యార్థులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో పల్లెకు దారి ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ భూమి పట్టా కావడంతో భూహక్కుదా రులు దారిని మూసి వేశారు.దీంతో చేసేదిలేక గ్రామస్తులు నడిచి వెళ్లాల్సి వస్తోంది.దీనిపై సబ్ కలెక్టర్,సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులు,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చిలకవారి పల్లెకి దారి ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోమల శాంతమ్మ మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు:పట్టణలోని క్రిష్ణనగర్ నందుహెచ్‌ఎంఎం హైస్కూల్ విశ్రాంత ఉపాధ్యాయులు సోమల మల్లయ్య సతీమణి సోమల శాంతమ్మ ఆకస్మాత్తుగా మరణించగా ఈరోజు ఉదయం పార్టీవదానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియజేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిమాజీఎమ్మెల్యేకోరముట్లశ్రీనివాసులుకార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకుడుతాతంశెట్టినాగేంద్ర, ఎంపీటీసీ మహేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర, చింతల విజయమ్మ, పాల్గొన్నారు.



# పాన్ ఇండియా రెస్క్యూ ,రిహాబిలిటేషన్ క్యాంపెయిన్ ప్రోగ్రాం

## – అగైనెస్ట్ చైల్డ్ లేబర్

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ పాన్ ఇండియా బాల కార్యక్రమం కార్మిక (రెస్క్యూ రిహాబిలిటేషన్ ) నిర్మూలన పునరావాస కార్యక్రమం జనవరి 17 శుక్రవారం అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం నందు లేబర్ డిపార్ట్మెంట్ లేబర్ ఆఫీసర్ కేఆర్ ఆనందబాబు పీలేరు పోలీసువిద్యా, వైద్య, శిశు సంక్షేమ న్యాయ శాఖల సమన్వయంతో స్థానిక గ్రేట్ విజన్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వారి సౌజన్యంతో పీలేరు పట్టణ పరిసర ప్రాంతాలలో బాల కార్మిక నిర్మూలన బాల కార్మిక చట్టం అవగాహన గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ కె.ఆర్ ఆనందబాబు మాట్లాడుతూ బాల కార్మికులను ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని అలా ప్రోత్సహించినవారు జైలుశిక్ష మరియు జరిమానాలతో శిక్షింపబడతారని అన్నారు. మండల విద్యాశాఖ అధికార ద్వయం మాట్లాడుతూ పీలేరు మండల పరిసర ప్రాంతాల్లో బడి బయట పిల్లలు శాతం తగ్గిందని ప్రతి ఒక్కరిని బడిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఇంకా ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే అందరినీ బడిలో ఉండేలా చేస్తామని అన్నారు. స్థానిక శిశు సంక్షేమ శాఖ గేట్ విజన్ సొసైటీ లు మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి బిడ్డబడిలోనేఉండాలనిప్రతిబిడ్డకుసరైన పోషకాహారం అందించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్థానికులు కాకుండా వలస వచ్చిన వారు ఎవరైనా ఉంటే పునరావాసం తో పాటు విద్య వైద్యంసకల సౌకర్యాలు మా సంస్థ ద్వారా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ పాటు, పీలేరు ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ ఫైరోజ్‌సమన్వ యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణదేవరాయులు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం పట్టణంలో ఉన్నటువంటి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు అంతేకాకుండా కార్యక్రమంలోవైస్ఎంపీపీరామిరెడ్డిధ్వజారెడ్డి,సర్పంచ్బుడిగి శివయ్య,అర్వీ రమణ,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర, ఎంపీటీసీ బండారుమల్లికార్జున,ఆంజనేయులు,నందాబాల,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు ఏకాగ్రతతో బస్సులు నడపాలి

– రోడ్డు రవాణా అధికారి డి.అశోక్ ప్రతాప్ రావు సూచన



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతా మాసోత్సవాలు మదనపల్లి 1 మరియు 2 డిపో సిబ్బందితో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మదనపల్లి రోడ్డు రవాణా అధికారి డి.అశోక్ ప్రతాప్ రావు ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ నెల 16న మొదలైన రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఫిబ్రవరి15 వరకు కొనసాగను న్నాయన్నారు. డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అలాగే డ్రైవర్లకు అన్ని జ్ఞానేంద్రియాలు సమర్ధవంతంగా ఉంటేనే ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయగలరన్నారు. మంచి ఆహారపు అలవాట్లను కలిగివుండాలని తెలియజేశారు. ఆర్.టి.సి. ప్రయాణం సురక్షితం,సుఖమయం,శుభప్రదంగా ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చే భాధ్యత ప్రతి ఒక్క డ్రైవరుపైన ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్బంగా మదనపల్లి 1 2 డిపోల అసోసియేషన్స్ నాయకులు సంయుక్తంగా రోడ్డు రవాణా అధికారికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు.

## రాయలసీమ జిల్లాల ఆర్జేడీగా కె.శామ్యూల్ బాధ్యతలు

– ఘనంగా సన్మానించిన విజయభారతి సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా డీఈవోగా పనిచేస్తూ ఆర్జేడీగా పదోన్నతి పొంది శుక్రవారం కడపలో రాయలసీమ జిల్లాల ప్రాంతీయవిద్యాసంచాలకులుగాపదవిబాధ్యతలుస్వీకరించిన కె.శామ్యూల్ నుమర్యాదపూర్వకంగావిజయభారతి విద్యాసంస్థ చైర్మెన్ డాక్టర్ ఎన్.సేతు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ఆర్.జె.డికి విన్నవించగా,దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్బంగా కె.శామ్యూల్ కు జ్ఞాపిక,పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సేతు విద్యాశాఖలో వివిధహోదాల్లో విధులు నిర్వహించిన కె.శామ్యూల్ సమర్ధతను గుర్తించి ప్రభుత్వం ఆర్జేడీగా నియమించడం శుభపరిణామమన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**రాజంపేట, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట ఆధ్వర్యంలో చలికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్న రాజంపేట రైల్వే స్టేషన్ పరిసరాల్లోని యాచకులకు దుప్పట్లుపంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు నరసింహ రాజు జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు జూన్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రాజు మాజీ రీజన్ చైర్మన్ మద్దిపట్ల రామకృష్ణ నాయుడు మాజీ జోన్ చైర్మన్ ఆరే .వెంకటసుబ్బయ్య నాయుడు మాజీ కార్యదర్శి దండే రవికుమార్ మాట్లాడుతూ పేదప్రజలకుఆపన్నహస్తంగాలైన్స్‌క్లబ్‌సేవచేయడంలోఎప్పుడూ ముందుంటుందని వారన్నారుచలికాలంలోతీవ్రంగాఇబ్బందిపడుతూ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయడం మంచి పరిణామం అని వారన్నారు.



## సంక్రాంతి పురస్కరించుకొని ముస్లింలకు ఆత్మీయ విందు



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట నియోజకవర్గం పట్టణం జనసేన పార్టీ కార్యాలయము యల్లటూరు భవన్ నందు. శుక్రవారంజనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఏర్పాటు చేసిన ఆత్మీయవిందుకు పట్టణంలోని ముస్లిం మిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ మతసామరస్యంలో భాగంగా పండుగలకు హిందూ ముస్లింలు పరస్పరం ఒకరింటికి మరొకరు ఆహ్వానించుకునే సాంప్రదాయంమనప్రాంతంలోఉందని,మిత్రులకు స్వయంగా వడ్డించడం చాలా ఆనందంగా ఉందని విచ్చేసిన ప్రతి సోదరుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రోడ్ డెవలప్మెంట్ డైరెక్టర్. గండికోట గుల్జారి భాష. టిడిపి మైనార్టీ నాయకులు షాహిద్. టిడిపి మైనార్టీ నాయకులు జిలాన్ భాష. మైనార్టీ టిడిపి నాయకులు. తుపాకుల భాష. మైనార్టీ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ నైపుణ్యాలపై అధ్యాపకులు పట్టు సాధించాలి

– మిట్స్ కళాశాలలో ఒక్కరోజు వర్క్‌షాప్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఇంగ్లీష్ మరియు విదేశీ భాషల విభాగం వారు అధ్యాపకులకు ప్రస్తుత కార్పొరేట్ దృశ్యాన్ని అనుసరించడంలో సాఫ్ట్ నైపుణ్యాలను పునర్నిర్వచిం చడం అనే అంశంపై శుక్రవారం ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. అధ్యాపకులలో సాఫ్ట్ నైపుణ్యాలను, వారి ఆలోచనలు పరిశ్రమలలో మారు తున్న నైపుణ్యనాలను పెంపొందిచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరు బ్రిలియో టెక్నాలజీస్ నుంచి రీతు శర్మ మరియు మెంటర్ కోచ్,యూనివర్సిటీ రిలేషన్స్,ప్రాక్టీస్ ప్రొఫెసర్ శాంభవి ఖరే,ఆపరేషనల్ ఎక్సలెన్స్ అండ్ యూనివర్సిటీరిలేషన్స్ లీడ్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు పాల్గొన్నారు. ముందుగా రీతుశర్మ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ప్రవర్తనా, వ్యక్తుల మధ్య,కమ్యూనికేషన్, నాయ కత్వం, సమస్య పరిష్కారం,నిర్వాహక వ్యక్తిత్వ లక్షణాలు ఎంతో ముఖ్యమని,ఇవి మానవుని వ్యవస్థీకృత ప్రవర్తన కలిగిన ప్రతిబింబాన్ని సూచించే నైపుణ్యాలు ఎంతో ముఖ్యమన్నారు. విద్యా ర్థుల రెసుమె గ్రూప్ డిస్కషన్ పరిశ్రమల లో జరుగుతున్న నూతన అంశాలను ముందుగా తెలుసుకొని విద్యార్థులను ప్రతి అధ్యాపకులు శిక్షణ అందించాలన్నారు. కార్యకమంలోవిభాగాధిపతిడాక్టర్ సమీనా, అధ్యాపకులు ట్రైనింగ్ విభాగం వారు పాల్గొన్నారు.

## బలిజల ఆత్మీయ సమావేశం

**రాజంపేట రూరల్ ,మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణ గీతాంజలి డిగ్రీ కళాశాలలో శుక్రవారం బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.వి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వి రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలిజ కులస్తుల వివిధ రకాల సమస్యలపైన చర్చించారు. రాజకీయ సమస్యలు, విద్యార్థుల సమస్యల పైన చర్చించుకొని వాటి పరిష్కారాలకు సలహాలు, సున్నాలు వివరించుకున్నారు. సమస్యల పరిష్కార వేదికగా తిరుపతి లో ఏప్రిల్ నెలలో రాయలసీమ, నెల్లూరు, ఒంగోలు తదితర ఆరు జిల్లాల బలిజ సంఘం 100వ సమావేశ ఏర్పా టుకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట రామయ్య, పోకల ప్రభాకర్, వెంకట రాజంపేట సుధాకర్, అగ్రహారం సుధాకర్, చంద్ర, గుగ్గిళ్ళ చంద్రమౌళి, గోపాల్, చంద్రశేఖర్ , నాగేంద్ర , శ్రీనివాసులు ,రామ, శ్రీనివాసులు, నందలూరు రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసేవకు పునరంకితమవుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

కొనియాడిన టిడిపి నాయకులు రామకృష్ణ ఆచారి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజాశ్రేయస్సుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నాయకుడు ఎమ్మెల్యే జహా అని టిడిపి సీనియర్ నాయకులు నాయకులు రామకృష్ణ ఆచారి కితాబునిచ్చారు. 20వ వార్డు పరిధిలో త్యాగరాజు వీధిలో నివాసముంటున్న సయ్యద్ ఖాదర్ బాషా,నసీబ్ జాన్ కుటుంబం సభ్యులు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. వారిది పేద కుటుంబ కావడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.25 వేల చెక్కును స్థానిక నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారితో కలసి చెక్కును అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు 20 వార్డు నాయకుడు తులసి రామ కృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి, శాలు వాతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే సియం సహాయ నిది నుండి ఆయా కుటుంబాలను ఆదుకొంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ తమ వార్డులో ఎమ్మెల్యే బాధిత కుటుంబం ఇంటికి వచ్చి చెక్కు అందించి ఆదు కోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుం బానికి సహాయాన్ని అందించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలను ఆపదలో ఆదుకునే మనస్తత్వం కలిగిన ఏకైక నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంతియాజ్,సంగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లదే హావా..

### మండలంలో ఎక్కడ తిరగని రేషన్ పంపిణీ వాహనాలు – నెలనెలా ప్రభుత్వం నుంచి వేతనాలు మంజూరు

వేంపల్లె, మేజర్‌న్యూస్ : వేంపల్లె మండల వ్యాప్తంగా ప్రజా పంపిణీ నడుపుతున్న రేషన్ డీలర్ల హవా.. నడుస్తున్నది. గత వైసిపి ప్రభుత్వం ప్రతి ఇంటికి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో ఇంటింటికి వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగేది. మండల వ్యాప్తంగా 31 మంది రేషన్ షాపులు ఉండగా అందులో దాదాపు 20 వేల కుటుంబాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ డీలర్లు వాహనాలు ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా చక్రం తిప్పుతున్నారు. 10 కిలోలకు ఎన్నిమిదిన్నర కిలోలు మాత్రమే బియ్యాన్ని ఇస్తూ తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎన్ డి యూ అపరేటర్లు మాత్రం పంపిణీ చేస్తామని చెప్పుతున్న డీలర్లు మాత్రం మీరు వాహనాలను ఇంటి వద్దనే పెట్టుకొండి పై అధికారులతో మేము మాట్లాడు కొంటామని చెప్పుతున్నట్లు సమాచారం. ప్రతి నెల వేతనాలు అందుతాయాని డీలర్లు చెప్పడంతో వారు కూడ వాహనాలను తమ ఇంటి వద్దే పెట్టుకొని ఇతర పనులు చేసుకొంటున్నారు. ఈ విషయంపై




తాహసిల్దారు హరినాథ్ రెడ్డిని వివరణ కోరగా ఎండియూ అపరేటర్లుకు ప్రతి నెల రూ 21 వేలు వేతనం ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. అందులో రూ 3 వేలు వాహనం కంతు కోసం కటింగ్ పోను రూ 18 వేలు ఎండియూ అపరేటర్లు ఆకౌంట్ లో జమ అవుతున్నట్లు చెప్పారు.

# ముఖ్యమంత్రి గారూ! కడప జిల్లా పై మీకు ఎందుకు అంత కక్ష ..?

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి, మేజర్‌న్యూస్ :కడప జిల్లా పై ముఖ్యమంత్రి కక్ష కట్టడం దురదృష్టకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కడప జిల్లా ప్రజలు 7 అసెంబ్లీ స్థానాలకు గానూ 5 స్థానాలలో టిడిపి కూటమి అభ్యర్థులను గెలిపించారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం కడప జిల్లాకు అన్యాయం చేస్తూ వున్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 7 నెలలయింది. ఈ 7 నెలల కాలంలో జిల్లాకు అనేక అన్యాయాలు జరిగాయి. అందులో కొన్ని రాష్ట్ర మంత్రి వర్గంలో జిల్లాకు ప్రాతినిధ్యం లేదు. గతం లో జిల్లా నుంచి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించేవారు. ప్రస్తుతం ఒక్క మంత్రి కూడా జిల్లా నుండి లేరు. రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా కొండవీటి చాంతాడంత నామినేటెడ్ పదవుల జాబితా ప్రకటించింది. అందులో కడప జిల్లా నుంచి ఒక్క చైర్మన్ లేరు. పుష్పక విమానం లాంటి టిటిడి బోర్డులో కడప జిల్లా నుంచి ఒక్కరూ కూడా లేరు. శాంతి భద్రతల దృష్ట్యా కడప జిల్లా సున్నితమైన, కీలకమైన జిల్లా. గత రెండున్నర నెలలుగా 6-11-2024 నుంచి రెగ్యులర్ ఎస్పీ లేదు. పొరుగున వున్న అన్నమయ్య జిల్లా ఎస్పీ నే ఇన్చార్జి ఎస్పీగా వున్నారు. .కేంద్ర ప్రభుత్వం 4-12-2023న కొప్పర్తి పారిశ్రామిక వాడకు రు 250 కోట్లతో ఎమ్మెస్ ఎంఇ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసింది. దీనిని కొప్పర్థి నుండి అమరావతి కి తరలిస్తూ24-9-2024 న రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు 2024-25 విద్యా సంవత్సరానికి 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయిస్తూ నేషనల్ మెడికల్ కమీషన్ 16-8-2024 న లెటర్ ఆఫ్ పర్మిషన్ ఇచ్చింది. మేము నిర్వహించ లేము. వసతి సౌకర్యం లేదు,



ఫాకల్టీ లేదు,ఆ సీట్లు మాకు వద్దు అని రాష్ట్ర ప్రభుత్వం 10-9-2024న నేషనల్ మెడికల్ కమీషన్ కు లేఖ వ్రాసింది. దానితో ఆ 50 సీట్లు రాకుండాపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేయని కారణంగా కడప – రాయచోటి – మదనపల్లి – బెంగుళూరు నూతన బ్రాడ్ గెజ్ పనులు మధ్యలో నిలిచిపోయాయి. రోడ్డు విస్తరణ పేరుతో 4 సంవత్సరాల క్రిందట వేంపల్లి – రాయచోటి రొడ్డును త్రవ్వి వదిలి పెట్టారు. ప్రయాణికులు ఆ రోడ్డు మీద నరకం చూస్తున్నారు. పట్టించుకున్న నాథుడే లేదు. కడప – రాజంపేట – కోడూర్ – రేణిగుంట జాతీయ రహదారి టెండర్లు అయిపోయి 15 నెలలైనా పనులు మొదలు పెట్టలేదు. ఈ మార్గంలో రద్దీ ఎక్కువగా వుంటుంది. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి.. విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగాలి. ఆ ఊసే లేదు. శనివారం ముఖ్యమంత్రి కడప జిల్లాకు వస్తున్న సందర్భంగా పై సమస్యలపై దృష్టి సారించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువ కుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, ఆరు సేర్ల సుబ్బ రాయుడు, వెంకటేష్, రమణ, మహబూబ్ బాషా (మాస్),వేమా నాగ రాజా, తిరుమల శెట్టి వెమయ్య, బద్రి, రవి, మధార్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో వేమన విశ్వవిద్యాలయానికి కాంస్య పతకం

### వ్యాయామ విద్యా విభాగం అధిపతి డాక్టర్ రామ సుబ్బారెడ్డి

కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: సాయిబాబా ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లెర్నింగ్, వేమన విశ్వవిద్యాలయంకు చెందిన క్రీడాకారుడు సిఎస్ఎస్ఆర్ఎం. జబ్బర్ కొండ ఫ్రాంక్ సాగర్ జాతీయ స్థాయిలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో కాంస్య పతకం సాధించాడు. ఈ క్రీడాకారుడు స్నాచ్ లో 140 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్ లో 166 కిలోలు ఎత్తి మొత్తం 306 కిలోలతో జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించాడు. ఇదే క్రీడాకారుడు దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో విశ్వవిద్యాలయానికి కాంస్య పతకం సాధించి అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు అర్హత పొందాడు. జాతీయ స్థాయిలో మొదటి ఎనిమిది శ్రేణుల క్రీడాకారులు తదుపరి అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలు ఆస్వాదించే అవకాశం ఉంటుంది. అందులో మూడవ శ్రేణిలో మన వేమన విశ్వవిద్యాలయ క్రీడాకారుడు ఉండటం ఆనందంగా ఉందని వేమన విశ్వవిద్యాలయ క్రీడా బోర్డ్ కార్యదర్శి, వ్యాయామ విద్యా విభాగం అధిపతి డా. కొల్వారు రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి మరియు క్రీడా బోర్డ్ చైర్మెన్ ఆచార్య కె. కిష్టా రెడ్డి క్రీడాకారుని అభినందించి రాబోయే రోజుల్లో



ఇండియాలో జరిగే ప్రపంచ విశ్వవిద్యాలయాల పోటీలలో వేమన విశ్వవిద్యాలయం తరపున ఖచ్చితంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య పుత్త పాపి రెడ్డి మరియు ప్రధాన అధ్యాపకులు ఆచార్య రఘునాథ రెడ్డి గాడి క్రీడా బోర్డును, శిక్షకులను, టీమ్ మేనేజర్ ప్రసాద్ రెడ్డిని అభినందించారు.

# ఎస్సీలకు సంబంధించిన పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తాం

### డైరెక్టర్లు మల్లేష్, అనిత దీప్తి.



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం అంబేద్కర్ భవనం నందు శుక్రవారం ఎస్సీలకు సంబంధించిన పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తామని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు గన్నేపాటి మల్లేష్, దుద్యాల అనిత దీప్తి పేర్కొన్నారు. అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జేఏసీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్లు వెంబడి ఈశ్వర్, తిరివీధిజయరాములు, రాయపాటి పాపయ్య, ఎంఇఎఫ్ బద్వేల్ అధ్యక్షులు ఓబయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అధ్యక్షులుగా ముండ్లపాటి పిచ్చయ్య అధ్యక్ష వహించి కార్యక్రమాన్ని జయప్రదం చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జయచంద్ర వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు వీరి బాలజ్యోజి మరియు పెద్దలు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప మేజర్‌న్యూస్ : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. గురువారం సాయంత్రం విజయవాడ నుండి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అంశంలో తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయ ఆనంద్‌తో కలిసి రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారాయణ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో తీసుకోవలసిన చర్యలు, చేపట్టవలసిన కార్యచరణ పై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని స్వచ్ఛ్ ఆంధ్రగా రూపొందించడానికి ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఆదిశగా మున్సిపాలిటీలలో, గ్రామాలలో పరిశుభ్రంగా చెత్త రహితంగా రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూఈ నెల నుండి వచ్చే 12 నెలల పాటు నెలకొక థీమ్‌తో 12 మాసాలకు 12 థీమ్‌లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జనవరి మాసంలో న్యూ ఇయర్ – క్లీన్ స్టార్ థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో సోర్సు-రిసోర్సు థీమ్‌తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్, ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను , ఏప్రిల్ లో ఇ-చెక్ థీమ్ తోను, మేలో నీరు-మీరు థీమ్‌తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టులో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్, కమ్యూనిటీ హైజిన్ థీమ్ తోను మరియు డిశంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో స్వచ్ఛభారత్ అంశంపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఇందులో భాగంగా ఐదు అంశాలను తీసుకొని ఒక షెడ్యూల్డ్ ను తయారు చేయాలని అన్నారు. అందులో గ్రామంలోపల, గ్రామం బయట చెత్త కుప్పలను గుర్తించి వాటిని తొలగించాలని అన్నారు. ఇందుకుగాను సంబంధిత అధికారులకు ఎలా చేయాలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలని అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గుర్తించిన చెత్త కుప్పలను తొలగించాలని ఆదేశించారు. మురికి కాలువలను శుభ్రపరచాలని చెప్పారు. ఓహెచ్ఆర్ఎస్‌లను శుభ్రపరచాలని అన్నారు. అమృత్ సరోవర్ పథకం కింద ప్రతి మండలంలో రెండు గ్రామాలను గుర్తించి సంపూర్ణ పరిశుభ్రతను కల్పించడం వాకింగ్ ట్రాక్, పరిసరాలను శుభ్రం చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఇంటి వద్ద వాడిన నీటిని బయటకు వెళ్లకుండా ఇనుకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈనెల 18వ తేదీన జరుగు స్వచ్ఛంద కార్యక్రమానికి పబ్లిక్ రిప్రెసెంటేటివ్స్ ను తప్పక ఆహ్వానించి పనిని ప్రారంభించాలని అన్నారు. అలాగే గతంలో ఉన్న స్థితి, మారిన స్థితిని ఫోటోలు తీసి డాక్యుమెంటేషన్ తయారు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కడప కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరితోపాటు వీఆర్వో విశ్వేశ్వర నాయుడు, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డిపిఓ రాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలి

## వైద్యాధికారి డాక్టర్ నాగరాజు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : దోమల నివారణ భాగమైన ఫ్రైడే డ్రైడే కార్యక్రమము మైదుకూరులోని సరస్వతి పేట పేటను వైద్య మరియు అధికారి డాక్టర్ నాగరాజు సందర్శించారు. ఈ సందర్భంగా తీసుకోవలసిన ప్రజలకు వివరించారు. ప్రతి శుక్రవారం నీరు నిల్వ ఉంచే తొట్లు కుండలు ఓవర్ హెడ్ ట్యాంకులు మొదలగు వాటిని నీరు లేకుండా చేసి ఆరబెట్టాలి. ఇంటి ఆవరణంలో పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు టెంకాయ చిప్పలు కూలర్లు ఉంటే వర్షపు నీరు వాటిలో నీరు నీరు నిల్వ ఉండి దోమల లార్వా పెరిగే ఉంటాయి కాబట్టి వాటిని ఇంటికి దూరంగా ఉంచాలి నిల్వ ఉన్న ప్రదేశాలలో వేస్ట్ అయిల్ బాల్స్ చల్లి దొమల లార్వాను నశింపజేయాలి. రాత్రిపూట వేపాకు పోగ నివాస ప్రదేశాలకు దూరంగా పారద్రోలాలి. ఇంకా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దోమతెరలను తప్పనిసరిగా వాడాలని సూచించారు. దోమల వలన కలిగే 5 రకాల జ్వరాల గురించి ప్రజలకు ఆయన వివరించారు. జ్వరము వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళి ముందుగా రక్తపరీక్ష చేయించుకోవాలని సూచించారు. దొమల నివారణ గురించి డిప్యూటి వైద్యాధికారి డాక్టర్ మల్లేష్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ అయేషా, సహాయ మలేరియా అధికారి జి. వెంకటరెడ్డి, సబ్‌యూనిట్ అధికారి బి. నరసింహారెడ్డి, ఆరోగ్యవిస్తరణాధికారి ఎం.వి.వి. ప్రసాద్‌లు మాట్లాడారు. స్థానిక ఎఎన్ఎం. స్వర్ణ, ఆషాకార్యకర్తలు, ప్రజలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పథకాల అమలు, పురోగతిపై సమావేశం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖకు సంబంధించిన పథకాల అమలు, వాటి పురోగతిపై సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవ కేంద్రం సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి వ్యవసాయ పథకాల అమలు, వాటి పురోగతిపై చర్చించినట్లు వివరించారు. ఈ సందర్భంగా పంట నమోదు, ఈ కేవైసీ ప్రక్రియ తదితర వాటిపై సిబ్బందితో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# పులివెందుల వైసిపి పట్టణ కన్వీనర్లకు సత్కారం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల వైసీపీ పట్టణ కన్వీనర్ లు ఎన్నికైన హాల్ గంగాధర రెడ్డి, హఫీజ్ లకు జే సి యస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ ఆద్వర్యంలో మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప చేతుల మీదుగా ఘన సత్కారం చేశారు . ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి మరియు మున్సిపల్ ఇంచార్జ్ వైయస మనోహర్ రెడ్డి లకు ముందుగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వైకాపా పార్టీ తమపై ఎంతో నమ్మకంతో ఈ పదవులను అప్పగించడం జరిగిందని పార్టీ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, పార్టీ మనుగడ కోసం అనునిత్యం పాటుపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్ కౌన్సిలర్ లు ఖాదర్ భాషా సిద్దయ్య పద్మనాభ రెడ్డి డానీ ఇతర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు

## జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో వేంపల్లిలోని తన కార్యాలయంలో శుక్రవారం శ్రీ కృష్ణ దేవరాయలు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లా డుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ, తెలుగు భాష, జాతి వైభవాని నలుమూలలకు చాటి చెప్పిన విజయ నగర సామ్రాజ్య వీరులు, అఖండ భారత మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని కొనియాడారు. ఇందులో వేంపల్లె మండలం జనసేన యువ నాయకుడు తిరుమల శెట్టి నాగ మల్లికార్జున, కార్యకర్తలు మహబూబ్ బాషా,పరశురాముడు, శీను, శేషు, మహేష్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన భూసంస్కరణ వాది జ్యోతిబాసు - సిపిఎం



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్ : దేశంలో భూసంస్కరణలు అమలు చేసిన నిజమైన నాయకుడు కామ్రేడ్ జ్యోతిబాసు అని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ కొనియాడారు. బ్రహ్మంగారి మఠంలో సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ నందు శుక్రవారం జ్యోతిబసు 15 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ... పచ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలో జ్యోతి బసు ముఖ్యమంత్రిగా ఆయన నాయకత్వంలో 25లక్షల ఎకరాలు పేదలకు పంచారని 25లక్షల ఎకరాలు కౌలుదారులకు మంజూరు చేశారని వారు కొనియాడారు. బెంగాల్ నందు వరుసగా 5 దపాలు అధికారంలోకి రావటంతో జ్యోతిబసు పాత్ర ఆమోఘమయినదని వారన్నారు. ప్రధానమంత్రి పదవిని అధిరోహించవలసి వచ్చిన పార్టీ నిర్ణయానికి కట్టుబడి పదవిని వదులుకున్నాడని కమ్యూనిస్టులకు పార్టీ నిర్ణయమేతప్ప వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని పార్టీ నిర్ణయమే శిరోధార్యం అని ఆచరనలో చూపిన గొప్ప వ్యక్తని 5దపాలు ముఖ్యమంత్రిగా ఉన్న అవినీతి మచ్చలేకుండా ఆదర్శ వంత నేతగా జీవించాడని ఆయన బాటలో నేటి యువత నడవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి గురయ్య, బైరి ప్రసాద్, ఎర్రంపల్లి అజయ్ కార్యకర్తలు భాస్కర్, శీను, ఆంజనేయులు, చిన్నప్ప, రమేష్, అరవింద్, దేవ, ప్రదీప్ లు పాల్గొన్నారు.

# క్రికెట్ ట్రోఫీనీ కైవాసం చేసుకున్న నరసన్న పల్లె విఆర్ 11 టీం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని సంక్రాంతి సందర్భంగా 9వ తేదీ ప్రారంభమై 20 టీములు పాల్గొనగా శుక్రవారం 17 తేది ముగిశాయి నరసన్న పల్లె వీఆర్ 11 టీంకు మొదటి బహుమతిగా ట్రోఫీని 20000 నగదును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి చేతుల మీదుగా అలాగే కొత్తూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సూర్యనారాయణ చేతులు మీదుగా అందజేశారు. రెండవ బహుమతి నరసన్న పల్లె 11 టీం కు మండల తెలుగుదేశం నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీని 10000 నగదును అందజేశారు. మూడవ బహుమతి గంగిరెడ్డి పల్లె టీం కు 5000 రూపాయలను నగదును ట్రోఫీని తెలుగుదేశం నాయకులు సాంబశివరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఇంకా కొద్ది మందికి గోల్డ్ మెడల్ బహుమతులు కూడా అందజేశారు . ఈ టోర్నమెంటు తిప్పన నరేష్ నాయుడు జ్ఞాపకార్థం ఆయన సోదరుడు తిప్పన సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్ డీలర్ల పరీక్ష కేంద్రం వద్ద ఘర్షణ

## ప్రజాస్వామ్యంలో ఉన్నామా అంటూ పరీక్ష కేంద్రం వద్ద బైఠాయించిన ఎమ్మెల్సీ సతీమణి

పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందులలో నిర్వహిస్తున్న రేషన్ డీలర్ల పరీక్ష కేంద్రం వద్ద తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తుల మధ్య శనివారం ఘర్షణ చోటు చేసుకోవడంతో, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి పరీక్ష కేంద్రం వద్ద బైఠాయించి ప్రజాస్వా మ్యంలో ఉన్నామా అంటూ ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేశారు. వివరా ల్లోకి వెళితే పులివెందుల టౌన్‌లో అహోబిలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు రేషన్ డీలర్ల నోటిఫికేషన్ పై శనివారం ఉదయం 10:30 గంటలకు ఎగ్జామ్ జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్సీ రాంగో పాల్ రెడ్డి సంబంధించిన మనిషి వేంపల్లి మండలానికి చెందిన తమ్మి శెట్టి ప్రకాష్, స్టోర్ డీలర్ ఎగ్జామ్ రాయుటకు 10 గంటలకు పై స్కూల్ వద్దకు రాగా అతనిని టిడిపి పార్టీకి చెందిన వేంపల్లి మండల ఇన్చార్జి రఘునాథరెడ్డి అనుచర వ్యక్తులు పరీక్ష రాయనికి వెళ్ళనీకుండా అత నిని పరీక్ష కేంద్రం దగ్గర నుంచి పక్కకు పిలుచుకొని పోయి బట్టలు చించి కాళ్ళ, చేతులతో కొట్టడం జరిగింది. వేంపల్లికు చెందిన తమ్మి శెట్టి ప్రకాష్ అతను రేషన్ షాప్ నెంబర్ 1143035, షాపు ఏరియా ప్రియా తోట తెంపల్లి వారి నుంచి తప్పించుకుని జరిగిన విషయాన్ని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మనుషులకు తెలపడంతో విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి వచ్చి హై స్కూల్ గేటు ముందర బయట నుంచి



పదినిమిషాల పాటు నిరసన తెలియజేసినారు. విషయం తెలిసిన వెం టనే పులివెందుల డిఎస్పి అర్బన్ సిఐ, రూరల్ సిఐ, అర్బన్ సిఐ, సిబ్బంది తోటి సంఘ టనా స్థలానికి చేరుకొని ఘర్షణ సర్దుబాటు చేసి, వేంపల్లి ప్రకాష్ పరీక్ష రాయనికి పోలీసు వారు లోపలికి పంపించడం జరిగింది ఈ విషయా లపై ప్రస్తుతం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పులివెందులలో లేరు ఆయన పులివెందులకు వస్తే టిడిపి ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగవచ్చు నేనేమోనని టిడిపి ఇరు వర్గాల మధ్య సమాచారం తెలుస్తోందని తెలిపారు

# 19 న 'ప్రజాకవి' వేమన జయంతి ఆచార్య జి. పార్వతి

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో 'ప్రజాకవి' వేమన జయంతిని ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి, సభాధ్యక్షులుగా యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, విశిష్ట అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ప్రధానవక్తగా 'శతావధాని' ఆముదాల మురళి (తిరుపతి) పాల్గొంటారని, ప్రముఖ రంగస్థల నటుడు ఎస్.నాగముని (మధుబాబు) వేమన పద్య పఠనం చేయనున్నట్లు తెలిపారు.

# శరవేగంగా పెద్దేరు ప్రాజెక్ట్ కాలువ మరమ్మత్తు పనులు

### ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాకే తలమాణికంగా నిలిచిన తంబళ్లపల్లె మండలం కొటాల పంచాయతీ పరిధిలోని పెద్దేరు ప్రాజెక్టు కాలువల మరమ్మత్తు పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మరమ్మతు పనులను పరిశీలించి ప్రాజెక్టు కుడి కాలువ 17 కి.మీ కు గాను 13 కి.మీ, ఎడమ కాలువ 15 కి.మీ కు గాను 13 కిలోమీటర్లు ముండ్ల కంపల తొలగింపు, రోడ్లు మరమ్మత్తు పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ నెలాఖరుకు కాలువల్లో ప్యాచింగ్ మరమ్మతులు పూర్తి చేసి రబీ సీజన్లో ఆయకట్టులోని చెరువులకు నీరు అందించి తద్వారా చెరువుల కింద సాగు, మూగజీవాలకు తాగునీటి సౌకర్యం కు సహకరిస్తామన్నారు. ప్రాజెక్టు పనులలో కాంట్రాక్టర్ శ్రీనివాసుల రెడ్డి నాణ్యత లోపం లేకుండా కాలువ పనులు పటిష్టంగా ఉండటానికి సహకరిస్తున్నట్లు చెప్పారు. మరమ్మత్తు పనులకు నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రాజెక్టు కాలువల పటిష్టత, గెస్ట్ హౌస్, క్వార్టర్స్, మరుగుదొడ్లు నిర్మాణాలు, తాగునీరు, ప్రాజెక్టులో బోటింగ్, పార్కింగ్ ఆధునీకరణకు సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైద్యుని నిర్లక్ష్యం - నిండు ప్రాణం బలి

### న్యాయం చేయాలంటున్న కుటుంబ సభ్యులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పంచాయతీ 18 వ వార్డు రామాయ పల్లెకు చెందిన రామయ్య గురువారం అర్ధరాత్రి ఇంటి వద్ద అస్వస్థకు గురికాగా, హుటాహుటిన పోరుమామిళ్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించగా డాక్టర్ జనార్ధన్ రెడ్డి అతనికి ఇంజక్షన్ మరియు మందులు ఇవ్వడంతో ఇంటికి వెళ్లారు. అనంతరం రామయ్య ఇంటి వద్ద వాంతులు చేసుకోవడంతో మరల హాస్పిటల్ కు తీసుకు రావడం జరిగింది. అనంతరం డాక్టర్ అతనిని పరీక్షించగా చనిపోయినట్లు తెలిపారు. ఇంజక్షన్ ఇవ్వడంతో రామయ్య చనిపోయారని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయగా అక్కడ నుండి డాక్టర్ పరారైనట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఉదయం వరకు శవంతో హాస్పిటల్ వద్ద ధర్నాకు దిగారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై కొండారెడ్డి అనుమానస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసి పోస్టుమార్టం పంపినట్లు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో వరి పంట వేరుశనగ పరిశీలన

### మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిధిలోని పొడదుర్తి మరియు నేటపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. వరి మరియు వేరుశనగ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించి, వరి పంటలో ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించినారు. వరిలో ఆకుముడత మరియు కాండం తొలుచు పురుగు ఆశించినట్లయితే, క్లోరిపైరిఫాస్ 500 యం.ఎల్ లేదా క్లోరంతో నిలిప్రోలు 60 యం.ఎల్, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించినట్లయితే మంచి దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు. వేరుశెనగ వేసే రైతులు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. జిగురు అట్టలు లింగాకర్షక బుట్టలు వాడకము, వలన అంచనా వేయవచ్చని, తెలిపారు. బీజామృతము ఘనజీవామృతము వంటి కషాయాల తయారీని గూర్చి వివరించినారు. వేరుశనగ పూత దశలో 200 కేజీలు జిప్సం ను ఒక ఎకరాకు వేయడం వలన అధిక దిగుబడిని సాధించవచ్చని తెలిపారు. సేంద్రీయ




ఎరువుల వాడటం వలన సూక్ష్మధాతు లోపాలను నివారించవచ్చని మరియు ఆరోగ్యవంతమైన పంటలను పండించడానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులనుపాటించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పంటలను పండించడానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు వికాస్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి ఉత్సవం



కడప, మేజర్‌న్యూస్ : కడప నగరం శ్రీకృష్ణ సర్కిల్ లోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి 554 జయంతి ఉత్సవం సందర్భంగా అఖిలభారత యాదవ మహా సంఘం కడప టౌన్ వారి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి గంగయ్య యాదవ్ మాట్లాడుతూ రాయలవారిని తమ కులానికి సంబంధంలేని వాళ్లు రాయలవారని తమ కులానికి చెందిన వాడని సొంతం చేసుకుంటుంటే మన వాళ్ళు తెలుసుకొని ముందడుగు వేయాలన్నారు. స్వయంగా అముక్తమాల్యదలో రాయల వారే తాను యదు వంశీయుడనని చెప్పి వ్రాయించిన విషయం జగద్వితీతమే కదా అన్నారు. విజయనగర సామ్రాజ్య చంద్రవంశం క్షత్రియ యాదవ రాజు దేశభాషలందు తెలుగు లెస్సన్న మన యాదవ వంశ శ్రేష్ట అనేక ప్రసిద్ధి దేవాలయాలు నిలబెలిపిన మహా మనిషి శ్రీకృష్ణదేవరాయలు గొప్ప త్యాగశీలి, రాజ్యపాలకుడు అని యాదవ మహాసభ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు కోనేటి ప్రతాప్ యాదవ్, ప్రచార కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్, పూల కిషోర్ యాదవ్, శివరాం యాదవ్, వెంకటరమణ యాదవ్, అచ్చయ్య యాదవ్, యాదవ సభ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ నల్సా పథకములపై న్యాయ సేవల సభ్యులకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

కడప మేజర్‌న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గరికపాటి దీన బాబు నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఇన్చార్జి చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యా య సేవాధికార సంస్థ, కడప వారు నల్సా పథకములు అయిన జాతీ య న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 ల పై న్యాయ సేవల సభ్యులకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను న్యాయ సేవా సదన్ కడప నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024: లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, స్పెషల్ జోనల్ పోలీస్ యూనిట్, సపోర్ట్ పర్సన్స్ గార్డియన్ మరియు వార్డ్ యాక్ట్, బాలల మరియు కౌమార లేబర్ చట్టం 1986, బాలల హక్కుల పరిరక్షణ చట్టం 2005, పిల్లల నిషేధ వివాహ చట్టం 2006 బాల్య న్యాయ చట్టం 2015 ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం పిల్లల హక్కు చట్టం 2009 లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణ చట్టం 2012 పిల్లల కోసం జాతీయ విధానం 2013 మిషన్ వాత్సల్య పథకం 2022 మోడల్ పోస్టర్ కేర్ మార్గదర్శకాలు 2024 పథకం కింద చర్యలు, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు న్యాయ సేవలు న్యాయ సేవలు ప్రదాతలు మరియు సంస్థల బాధ్యతలు మొదలుకు వాటిని వివరించారు.జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ



(నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024.. వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం 2022, జాతీయ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రాం పథకం కింద చర్యలు మరియు జోక్యాలు మానసిక ఆరోగ్యం సంరక్షణ పొందే హక్కులు హక్కు వ్యక్తిగత పరిచయాలు, కమ్యూనికేషన్, ముందస్తు, భద్రత హక్కు, ఇంట్లో, కుటుంబంతో నివసించే హక్కు, న్యాయం పొందే హక్కు, మానసిక ఆరోగ్యం వద్ద న్యాయ సేవలు స్థాపనలు మనోన్యాయ క్లినిక్లు చట్టపరమైన సేవల ప్రదాతలు,సంస్థ యొక్క బాధ్యతలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా సభ్యులైన కడప శాశ్వత లోక్ అదాలత్ మరియు పబ్లిక్ యుటిలిటీ సేవలు చైర్మన్ గౌరవ శ్రీ స్వర్ణ ప్రసాద్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ బి.ఆర్.సుభాష్ యాదవ్, హెలెన్ కెల్లర్ స్కూల్ మరియు కాలేజ్ కరస్పాండెంట్ పి.దౌలత్ ఖాన్, ప్యానల్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటించండి ప్రమాదాలకు దూరంగా ఉండండి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్




పులివెందుల, మేజర్‌న్యూస్: 36వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం పులివెందులలోని ఆర్టీసీ డిపో నందు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు ప్రశాంతమైన మనసుతో విధులకు హాజరుకావాలని, రోడ్డు ప్రమాదాలు చాలావరకు మానవ తప్పిదం వల్లనే జరుగుతున్నాయని, డ్రైవర్లు నిర్లక్ష్యంగా ఓవర్టేక్ చేయరాదని, రోడ్డు మలుపులలో అధిక వేగంతో నడప రాదని, డ్రైవర్ల కంటి చూపు సరిగ్గా లేక పోవడం వంటి కారణాలు కూడా ఉన్నాయని, డ్రైవర్లు జాగ్రత్తలు పాటించినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చునని డ్రైవర్లకు సూచ నలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీ రమకృష్ణ ఎస్ టి ఐ కులయప్ప, ఎమ్ ఎఫ్ శ్రీకాంత్, ఎస్ డి ఐ గోపాల్ రెడ్డి మోటార్ వెహికల్ సిబ్బంది ఆర్టీసీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.